క్లుప్తంగా

కాంగ్రెస్‌లో చేరిక



ములుగు: సీఎం కేసీఆర్ ఇంట్లో ఉన్న ఉద్యోగాలు ఊడగొడితేనే రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలే వస్తాయని ఎమ్మెల్యే సీతక్క అన్నారు. ఈ మేరకు ములుగు పట్టణానికి చెందిన రేసోజు మను, బాలాజీ హేమంత్, పొన్నాల సాగర్, కట్ల వంశీ, సాదు రాకేష్, పోతిరెడ్డి శ్రీనివాస్, నితిన్, మల్లికార్జున్‌తో పాటు 20 మంది యువకులు గురువారం పార్టీలోకి చేరగా సీతక్క కండువా కప్పి ఆహ్వానించారు. ఈసందర్భంగా సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను గాలికి ఒదిలేసిందని ఆరోపించారు. మరో సారి కేసీఆర్‌ను సీఎంగా చేసేందుకు ప్రజలు సిద్దంగా లేరని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంతోకి వస్తే 2లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని అన్నారు. రైతులకు రూ. 2లక్షల వరకు రుణమాఫీ అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కిసాన్‌కాంగ్రెస్ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రవిచందర్, కంబాల రవి, అశోక్‌గౌడ్, నూనేటి శ్యాం, శర్ఫోద్దీన్, రతన్, సారయ్య, సాంబయ్య పాల్గొన్నారు.

పేదలకు ఇళ్లు కేటాయించాలి



ములుగు: అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాయించాలని కోరుతూ ములుగు పట్టణ నిరుపేదలు గురువారం జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతికి వినతిపత్రాన్ని అందించారు. స్పందించిన నాగజ్యోతి అర్హులకు తప్పకుండా ఇళ్ల కేటాయించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల జేఏసీ అధ్యక్షుడు ముంజాల భిక్షపతిగౌడ్, సానికొమ్ము రమేష్‌రెడ్డి, వేములపల్లి భిక్షపతి, మహిళలు గద్దల లక్ష్మీ, ములుగుగోజు రత్న, ఝాన్సీ, విజయ, మున్ని తదిరుతరులు పాల్గొన్నారు.

పరామర్శ



ములుగు రూరల్: మండలంలోని జంగాలపల్లి గ్రామానికి చెందిన ముసినపల్లి రవి, నాగెల్లి బుచ్చమ్మ, చింతల నిర్మల ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాలను ములుగు ఎమ్మెల్యే సీతక్క గురువారం పరామర్శించారు. బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందించి, భరోసా కల్పించారు.

'బెదిరింపు వ్యాఖ్యలు సరికాదు'

ఎస్ఎస్‌తాడ్వాయి: బీఆర్ఎస్ పార్టీ నాయకత్వంపై కాంగ్రెస్ నాయకులు బెదిరింపు వ్యాఖ్యలు మానుకోవాలని బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్‌చార్జి బందెల తిరుపతి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వాస్తవాలను గ్రహించకుండా కాటాపూర్ మాజీ సర్పంచ్ లంజపెల్లి నర్సయ్య మాట్లాడిన మాటలు మతిస్థిమితం లేని విధంగా ఉన్నాయని తెలిపారు. కాటాపూర్ సర్పంచ్‌గా పని చేసిన హయంలో ఆయన చేసిన అభివృద్ధి గ్రామ ప్రజలకు తెలుసని పేర్కొన్నారు. అన్నారం పెద్ద చెరువు మరమ్మతులు, కాటాపూర్‌లో డబుల్‌బెడ్రూం ఇళ్లు, కాటాపూర్‌లో విద్యుత్ సబ్‌స్టేషన్, తాడ్వాయి నుంచి రంగాపూర్ వరకు తారు రోడ్డు నిర్మాణంతోపాటు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుంది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా ప్రశ్నించారు.

'జీఓలను ఖూనీ చేస్తున్న ఉన్నతాధికారులు'



ఏటూరునాగారం: ఐటీడీఏ పరిధిలోని గిరిజన గ్రామాల్లో రాజ్యాంగ బద్దమైన జీఓలను అమలు చేయాలని, వాటిని ఉన్నతాధికారులు కూని చేస్తున్నారని ఆదివాసీ స్టూడెంట్ యూనియన్ (ఏఎస్‌యూ) రాష్ట్ర అధ్యక్షుడు దబ్బగట్ల సుమన్ ఆరోపించారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జీఓ నంబర్ 3ని అమలు చేయాలన్నారు. గిరిజన పల్లెల్లో నిర్బంధ విద్య నీరు గారిపోతుందన్నారు. ఈ విషయంలో అధికారులు, ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. సమావేశంలో చందా మహేష్, రామారావు, కోటి సంతోష్ పాల్గొన్నారు.

సమగ్రశిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

● ఎమ్మెల్యే సీతక్క



సమగ్రశిక్ష ఉద్యోగులకు మద్దతుగా మాట్లాడుతున్న ఎమ్మెల్యే సీతక్క

ములుగు: సమగ్రశిక్ష ఉద్యోగులను ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలని స్థానిక ఎమ్మెల్యే సీతక్క డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని పోస్టాఫీస్ ఎదుట నిర్వహిస్తున్న 11వ రోజు రిలే నిరాహార దీక్షకు సీతక్క ముఖ్య అతిథిగా హాజరై మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గత 17 సంవత్సరాలుగా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో 22000 మంది సమగ్రశిక్ష ఉద్యోగులందరినీ ఒకేసారి రెగ్యులరైజ్ చేయాలన్నారు. ఉద్యోగులందరికీ రూ.10లక్షల జీవిత బీమా, రూ.5లక్షల ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళా ఉద్యోగులకు 180 రోజులతో కూడిన ప్రసూతి సెలవులు ప్రకటించాలని అన్నారు. పార్ట్ టైం ఉద్యోగులను ఫుల్ టైం ఉద్యోగులుగా పరిగణించాలని, విద్యా శాఖ నియామకాల్లో వెయిటేజ్ మార్కులు ఇవ్వాలని అన్నారు. సమగ్రశిక్ష ఉద్యోగాలను భర్తీ చేసింది కాంగ్రెస్ పార్టీ అని, వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రాగానే క్రమబద్ధీకరణ జరిగేలా చూస్తామని అన్నారు. మేనిఫెస్టోలో ఈ విషయాన్ని పొందుపరుస్తామని పేర్కొన్నారు. బండారుపల్లి ఉన్నత పాఠశాల హెచ్ఎం బీవీఎస్ మూర్తి మద్దతు తెలిపారు, ఉద్యోగులకు ఆర్థిక సాయం చేశారు. ఎస్టీయూ సంఘం జిల్లా అధ్యక్షుడు ఏళ్ల మధుసూదన్, ఉపాధ్యక్షుడు కరణ్‌సింగ్ ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో సమగ్రశిక్ష ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు చల్లా భాస్కర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కరుణాకర్, విష్ణు, కుమార్ పాడియా, చిరంజీవి, రవికుమార్, నాగభూషణం, సీతక్క వెంట కాంగ్రెస్ పార్టీ కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రవిచందర్, తదితరులు పాల్గొన్నారు.

కూలీల కష్టం దళారుల పాలు

● తునికాకు కూలీల ఆగ్రహం



కల్లెదారుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న బాధితులు

మంగపేట: కష్టపడి తునికాకు కోసిన కూలీలకు అందాల్సిన బోనస్ డబ్బులు అటవీశాఖ అధికారుల నిర్లక్ష్యం, కల్లెదార్ల స్వార్థంతో దళారుల పేరుతో దోచుకుంటున్నారని బాధిత కూలీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని తిమ్మంపేటకు చెందిన కూలీలు తమకు రావాల్సిన తునికాకు బోనస్ డబ్బులు తునికాకు కోయని వ్యక్తుల బ్యాంక్ అ కౌంట్లలో ఎలా వేశారని మంగపేట రేంజ్ కార్యాలయాన్ని గురువారం ముట్టడించి నిరసన తెలిపారు. విషయంపై తిమ్మంపేట బీటాఫీసర్ పాయం రజి తను వివరణ కోరగా 2016లో కోసిన తునికాకు కూలీలకు బోనస్ డబ్బులు రూ.51,000 వచ్చాయన్నారు. అప్పట్లో తునికాకు కోసిన కూలీలకు సంబంధించిన రికార్డు తమ వద్ద లేకపోవడంతో అప్పట్లో కల్లెదారుగా పనిచేసిన జితేందర్‌ను కూలీల పేర్లు ఇవ్వాలని అడిగినట్లు చెప్పారు. ఆయన ఇచ్చిన 16 మంది పేర్లు ఆన్‌లైన్ చేశామన్నారు. ఆన్‌లైన్ చేసిన 16 మంది బ్యాంక్ అకౌంట్‌లో బోనస్ డబ్బులు పడ్డాయని ఆమె తెలిపారు. 16 మంది పేర్లలో కొందరు అసలు తునికాకు కోయని వారి పేర్లు, కల్లెదారు బంధువుల పేర్లు ఉన్నాయని వారి పేర్లు ఎలా రాసి ఇచ్చావని కల్లేదారుపై కూలీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు చెందాల్సిన బోనస్ డబ్బులు తమకు ఇప్పించాలని లేని పక్షంలో తాము రేంజ్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపడతామని హెచ్చరించారు. మండలంలోని మరికొన్ని గ్రామాల్లో సైతం కొందరు కల్లెదా ర్లు స్థానిక అటవీశాఖ బీటాఫీసర్లతో కుమ్మక్కై తునికాకు కోయని వ్యక్తులు, వారి బంధువుల పేర్లను ఆన్‌లైన్ చేయించి బోనస్ డబ్బులు దండుకున్నారనే ఆరోపణలు ఉ న్నాయి. ఇదే సమస్య జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. విషయంపై సంబంధిత అట వీ శాఖ ఉన్నతాధికారులు ఎలా స్పందిస్తారో చూడాలి.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ సుకుమార్



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి భవ్యశ్రీ

ములుగు రూరల్: నివాస ప్రాంతాల్లో నీటి నిల్వలు లేకుండా, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గోవిందరావుపేట మండల వైద్యాధికారి డాక్టర్ సుకుమార్ అన్నారు. ఈ మేరకు గురువారం మండలంలోని మచ్చాపూర్‌లో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. నీటి నిల్వల కారణంగా దోమలు వృద్ధి చెంది మలేరియా, డెంగీ వంటి విష జ్వరాలు వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. జ్వరం, తలనొప్పి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. అనంతరం గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించి జ్వర పీడితులకు పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సదానందం, సురేష్, కృష్ణ, ఏఎస్ఎం లక్ష్మి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత తోనే ఆరోగ్యం

వెంకటాపురం(కె): పరిసరాల పరిశుభ్రత తోనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని ఎదిర వైద్యాధికారి భవ్యశ్రీ అన్నారు. గురువారం మండల పరిధిలోని బోదాపురం దానవాయిపేట, వీఆర్‌కే పురం గ్రామాల్లో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలను నిర్వహించారు. వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఫీవర్ సర్వే చేశారు. గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేసి మందులను అందజేశారు. అనంతరం గ్రామస్తులకు సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

ఇంటింటా ర్యాపిడ్ ఫీవర్ సర్వే



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి

మంగపేట: మండలంలోని కొత్తచీపురుదుబ్బ గ్రామంలో బ్రాహ్మణపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి నిఖిల్‌కుమార్ ఆధ్వర్యంలో వైద్య బృందంతో కలిసి గురువారం ఇంటింటా ర్యాపిడ్ ఫీవర్ సర్వే నిర్వహించారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధులు, దోమల కారణంగా ప్రజలుతున్న జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన వైద్య సిబ్బందితో ఇంటింటికి వెళ్లి పరిసరాలను పరిశీలించి ప్రజల ఆరోగ్య పరిస్థితులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనారోగ్యంతో ఉన్న వారికి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎలాంటి అనారోగ్య లక్షణాలు ఉన్నా, జ్వరం వచ్చినట్లు అనిపించినా వెంటన స్థానిక ఏఎస్ఎం, లేదా పీహెచ్‌సీకి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకుని వైద్యం పొందాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబల కుండా జనావాసాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కలుషిత నీరు తాగొద్దని, నిల్వ ఉంచిన ఆహారాన్ని తినొద్దన్నారు. వేడి వేడి ఆహారాన్ని తీసుకుకోవాలని, కాచి చల్లార్చిన నీటిని వడపోసి తాగు నీటికి వినియోగించాలన్నారు. ప్రధానంగా దోమ కాటు ద్వార వ్యాప్తి చెందే మలేరియా, డెంగీ, విషజ్వరాల బారిన పడకుండా ప్రతి ఒక్కరు దోమతెరలు వినియోగించాలని సూచించారు. గ్రామాల్లో అనుభవం లేని వైద్యలను సంప్రదించి సరైన వైద్యం అందక ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దన్నారు. పీహెచ్‌సీలో అన్నిరకాల రక్త, మూత్ర పరీక్షలతో పాటు మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ పరీక్షలు అందుబాటులో ఉన్నాయని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ జయశ్రీ, ఏఎస్ఎం అరుణ, ఆశా కార్యకర్త పార్వతి, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటింటి సర్వే

మంగపేట మండలంలోని నర్సింహాసాగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని శనిగకుంటలో చుంచుపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి వేణు, శైలజ ఆధ్వర్యంలో బుధవారం ఫీవర్‌సర్వే, ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు వ్యక్తిగత పరిశుభ్రత తప్పక పాటించాలని, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై తీసుకోవాల్సిన జాగ్రతలను వివరించారు. వైద్యశిబిరంలో 49 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. 10 మంది జ్వరపీడితుల నుంచి రక్త నమూనాలు సేకరించి మలేరియా, డెంగీ, టైఫాయిడ్ వైద్యపరీక్షలు నిర్వహించగా నెగెటివ్ రిపోర్టు వచ్చిందన్నారు. వైద్యశిబిరంలో పీహెచ్ఎన్ శైలజ, హెచ్‌వీ ముత్తమ్మ, ఏఎన్ఎం సారమ్మ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా హిందీ భాషా దినోత్సవం



విద్యార్థికి బహుమతి అందజేస్తున్న అధ్యాపకులు

ములుగు: హిందీ భాషా దినోత్సవాన్ని గురువారం జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కొప్పుల మల్లేశం మాట్లాడుతూ దేశంలో అత్యధికంగా మాట్లాడేది భాషా అని, భారత ప్రభుత్వం హిదీని అధికారిక భాషగా గుర్తించిందని అన్నారు. హిందీ అధ్యాపకురాలు డాక్టర్ పోరిక నాగమణి మాట్లాడుతూ.. అపారమైన సాహిత్యం ఉన్న హిందీ అన్ని రాష్ట్రాలకు అనుసంధానంగా ఉందని అన్నారు. హిందీ ప్రత్యేకతను తెలియజేయడానికి హిందీ దివాస్ జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సాంస్కృతిక పోటీలు నిర్వహించి ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రజినీలత, ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ శ్రీకాంత్, అకాడమిక్ కో ఆర్డినేటర్ వెంకన్న, అధ్యాపకులు మహేందర్, యుగేందర్, యాకూబ్, ఉమాదేవి, రమేష్, శ్రీనివాస్, మౌలానా తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనలో పేదలు బతకలేని స్థితి

● గండ్ర సత్యనారాయణ రావు



పార్టీలో చేరిన వారితో సత్యనారాయణరావు

భూపాలపల్లి రూరల్ : బీఆర్ఎస్ తొమ్మిదిన్నరేళ్ల పాలనలో రాష్ట్రంలో పేదలు బతకలేని స్థితి నెలకొందని టీపీసీసీ సభ్యుడు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. మండలంలలోని నేరేడుపల్లి, తదితర గ్రామాలకు చెందిన పలువురు వార్డు మెంబర్ సిరికొండ శ్రీలత సుధీర్ దంపతుల సమక్షంలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో గురువారం చేరారు. ఈ సందర్భంగా కొత్తపల్లిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారికి గండ్ర సత్యనారాయణరావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. పలువురు బీఆర్ఎస్ వైఖరితో విసిగి కాంగ్రెస్‌లో చేరుతున్నట్టు తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందని ఆయన అన్నారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో మూడెడ్ల సురేష్, పుట్టపాక రాజు, ఉమ్మనవేణి కొమురయ్య, జక్కుల దేవేందర్, సిమ్మనవేణి సాంబయ్య, అనవేని మొగిలి, సాగర్ల రవి, బొందుగుల రమేష్, బొందుగుల తిరుపతి, దాసరి సదానందం, సాగర్ల దేవేందర్, బొందుగుల రాజు, ఉమ్మనవేని నరేష్, ఉమ్మనవేని గోపి, సిరికొండ పోషాలు, జునుగరి మల్లయ్య, ఎలుకటి ఓదెలు, ఎలుకటి రాజయ్య, పిట్టల రమేష్, గీద రాజిరెడ్డి, గీద దేవేందర్, సాగర్ల లలిత, ముడెడ్ల రాణి, సాగర్ల మల్లక్క, గీద సారక్క, మూడేడ్ల లక్ష్మీ, బొందుగుల సారక్క, దాసరి భాగ్యమ్మ ఉన్నారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె



సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు



సీడీపీఓకు వినతి ప్రతం అందజేస్తున్న అంగన్ వాడీలు



ప్రతిజ్ఞ చేయిస్తున్న విజయలక్ష్మి

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల సమ్మె గురువారం నాటికి నాలుగో రోజు చేరుకుంది. ఈసందర్భంగా సీఐటీయూ నాయకుడు దావూద్ మాట్లాడుతూ..గన్‌వాడీలకు రావాల్సిన బెనిఫిట్స్ ఇవ్వాలన్నారు. సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో కమ్మూరునిషా, రాధా, జయలక్ష్మి పాల్గొన్నారు.

సీతక్క మద్దతు

ములుగు రూరల్: నాలుగు రోజులుగా తమ న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలో అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మెకు ములుగు ఎమ్మెల్యే సీతక్క మద్దతు తెలిపారు. అంగన్‌వాడీలు సీతక్కకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 70వేల మంది అంగన్‌వాడీ ఉద్యోగులు ఉన్నారని నిత్యావసర ధరలకు అనుగుణంగా కనీస వేతనాలను అమలు చేయాలని అన్నారు. అంగన్‌వాడీలు పోరాటాలు చేస్తున్న సంఘాలతో కాకుండా ప్రభుత్వ అనుకూల సంఘాలతో చర్చలు జరుపుడం సరికాదని అన్నారు., కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రత్నం రాజేందర్, అంగన్‌వాడీ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

వెంకటాపురం(కె) : అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం సీడీపీఓ శిరీషకు వినతి పత్రం అందజేశారు. సమస్యలను పరిష్కరించాలని కోరుతూ.. అంగన్‌వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె నాల్గో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మక్క, అరుణ, మీనా కుమారి, ప్రేమ కుమారి, గంగభవాని, రాజేశ్వరి తదితరులు ఉన్నారు.

పోషకాహార విలువలపై అవగాహన

మంగపేట: మండలంలోని మల్లూరు సెక్టార్ పరిధిలోని దేవనగరం అంగన్‌వాడీ కేంద్రంలో సెక్టార్ సూపర్‌వైజర్ తెల్లం విజయలక్ష్మి ఆధ్వర్యంలో గర్భిణులు, బాలింతలకు పోషకాహార విలువలపై అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం, పాఠశాల విద్యార్థులు, గర్భిణీ, బాలింతలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రతి రోజు అందించే పౌష్టికాహారం పోషక విలువలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ రాజేశ్వరి, విజయలక్ష్మి, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

భారీ వర్షం



వర్షానికి నిర్మానుష్యమైన మండల కేంద్రం

కాటారం : మండలంలో గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు భారీ వర్షం కురిసింది. తేలికపాటి చినుకులతో మొదలై కుండపోతగా కురిసింది. రోడ్లపైకి నీరు చేరడంతోపాటు డ్రైనేజీలు వరద నీటితో నిండిపోయాయి. పత్తి చేలలోకి నీరు చేరింది. గ్రామాల్లోని వాగులు, వంకలు వరదనీటితో నిండుకున్నాయి. శంకరంపల్లి సమీపంలో పిడుగు పడడంతో విద్యుత్ ఇన్సులెటర్లు పాడై విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. విద్యుత్ శాఖ సిబ్బంది మరమ్మతులు చేసి పునరుద్ధరించారు.

మహదేవపూర్ : మండలంలో బుధవారం రాత్రి నుంచి గురువారం సాయంత్రం వరకు ఎడతేరపి లేకుండా వర్షం కురిసింది. మండలంలో మొత్తం 90.6 మిల్లీలీటర్ల వర్షపాతం నమోదైనట్టు జిల్లా స్టాటిస్టికల్ అధికారి తెలిపారు. చెరువులు, వాగులు పొంగిపొర్లాయి.

చిరుధాన్యాలతో ఆరోగ్యం మెరుగు

మొగుళ్లపల్లి : ఆహారంలో చిరుధాన్యాలు తీసుకుంటే ఆరోగ్యం మెరుగౌతుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రజిత తెలిపారు. పోషణ మాసోత్సవాల్లో భాగంగా మండలంలోని కొర్కిశాల, పెద్దకోమటిపల్లి, మెట్టుపల్లి, మొట్లపల్లి గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం సీమంతాలు, అక్షరాభ్యాసాలు నిర్వహించారు. అనంతరం చిరుధాన్యాలతో వంటకాలు చేశారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ రజిత మాట్లాడారు. ప్రతిరోజు ఆహారంలో ఒక పూట చిరుధాన్యాలను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. కిశోర బాలికలు, గర్భిణులు, బాలింతలు రక్తహీనతను అధిగమించేలా ఐరన్, కాల్షియం, ఫైబర్, విటమిన్లు ఎక్కువగా ఉండే ఆకు కూరలు, కూరగాయలు, పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని సూచించారు. చందు, హరిప్రసాద్, సాజిత, రాజశేఖర్, దేవేంద్ర, రాజకుమారి, రమాదేవి ఆయాలు పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్ఎంహెచ్ ఏర్పాటు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న రమేష్

ములుగు రూరల్: జిల్లా కేంద్రంలో ఎస్సీ ఎస్ఎంహెచ్‌ను ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోత్ రమేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం గోవిందరావుపేట మండలం పస్రాలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గోవిందరావు పేట మండలంలో ఎస్టీ ఎస్ఎం హెచ్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఏజెన్సీ గ్రామాల విద్యార్థులు కళాశాల విద్యకు దూరమవుతున్నారని పేర్కొన్నారు. తాడ్వాయి, ఏటూరు నాగారం, కన్నాయిగూడెం మండలాల విద్యార్థులు హాస్టల్ వసతి లేక ఉన్నత విద్యకు దూరమవతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ఎస్ఎంహెచ్‌లను ఏర్పాటు చేయాలని లేని పక్షంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు రవి, స్వామి, శివ, రవితేజ, బాలు, యుగేందర్ పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు



స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ అధికారులు

వెంకటాపురం(కె): మండల పరిధిలోని వీరభద్రవరం గ్రామ సమీపంలోని అటవి ప్రాంతంలో గురువారం గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులు చేసిన సంఘటన చోటు చేసుకుంది. ఎక్సైజ్ ఎస్సై వెంకన్న చందు తెలిపిన వివరాలు ప్రకారం.. వీరభద్రవరం గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో జోరుగా గుడుంబా తయారు చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ దాడుల్లో సుమారు 2,500 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో గుడుంబా విక్రయించిన, తయారు చేసిన చట్టరీత్యా నేరమని అన్నారు. గ్రామాల్లో గుడుంబా విక్రయిస్తున్నట్లు తెలిస్తే ఎక్సైజ్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఈ దాడుల్లో సిబ్బంది నవీన్, తిరుపతి, నాగరాజు, వీరన్న తదితరులు ఉన్నారు.

వేతనాలు, బిల్లు బకాయిలు చెల్లించాలి

భూపాలపల్లి అర్బన్ : మధ్యాహ్న భోజనం కార్మికులకు పెంచిన వేతనాలు, బిల్లు బకాయిలు వెంటనే చెల్లించాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథక కార్మికుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొరిమి సుగుణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆమె ఆధ్వర్యంలోని బృందం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాను గురువారం కలిసి వినతిపత్రం అందజేసింది. అనంతరం సుగుణ మాట్లాడారు. ప్రభుత్వం వంట సామగ్రి, నిత్యావసర వస్తువులు పంపిణీ చేయకపోవడంతో కార్మికులు ఇబ్బంది పడుతున్నట్టు చెప్పారు. కార్మికుల అక్రమ తొలగింపును నివారించాలని, వేతనాలు, బకాయి బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం హామీ మేరకు మధ్యాహ్న భోజన కార్మికులకు బకాయి డబ్బులు ఈనెల 20లోపు బ్యాంకు ఖాతాల్లో వేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సమ్మెలోకి వెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెరుగు రమేష్, వరలక్ష్మీ, స్వర్ణలత, మల్లమ్మ, రాజేశ్వరి, భవానీ, భాగ్య, రజని, రజిత, సరస్వతి, సుగుణమ్మ, పుష్ప పాల్గొన్నారు.

ఉత్సాహంగా పొలాల అమావాస్య



దుక్కిటెద్దులను ముస్తాబు చేసిన రైతులు

కాళేశ్వరం : కాళేశ్వరంలో రైతులు పొలాల అమావాస్య పండుగను ఉత్సాహంగా నిర్వహించారు. గురువారం సాయంత్రం దుక్కిటెద్దులకు రంగులు పూసి, నెమలి ఈకలు, దండలు కట్టి అందంగా అలంకరించారు. కాళ్లకు గజ్జెలు కట్టి డప్పుచప్పుళ్లతో గ్రామంలో ఊరేగించారు. అనంతరం దుక్కిటెద్దులతో శ్రీకాళేశ్వర ముక్తీశ్వరస్వామి ఆలయ ప్రదక్షిణ చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో రైతులు బండి శ్రీనివాస్, కొండయ్య, మాచెర్ల మనోహర్, కొండ్ర శ్రీనివాస్, మహేష్, అనిల్ పాల్గొన్నారు.